## కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ



**చిత్తూరు, పెన్ పవర్ మే25 :** మే 26 వ తేదీన సోమవారం చిత్తూరు కలెక్టరేట్‌లో ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ను ఉ.9.30 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్‌లోని సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు ఉ.9 గం.కల్లా తప్పక హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. దీనితో పాటు నియోజక వర్గ,మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.

## కరుణీక సంఘం ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహం



**శ్రీకాళహస్తి / పెన్ పవర్ /ప్రతినిధి/ మే 25 :** శ్రీకాళహస్తి పట్టణంలోని కొత్తపేటలోని శ్రీ విజయలక్ష్మి డిగ్రీ కాలేజీ నందు ఆదివారం కరుణీక సంఘం ఆధ్వర్యంలో ఈ సంవత్సరం 10వ తరగతి మరియు ఇంటర్ లో పాసైన విద్యార్థులకు మెమంటో ప్రధానం, నగదు పురస్కారం చేసి వారిని అభినందించడమైనది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధులుగా కె.ఏ. మునిసురేష్ పిళ్ళై, కె. విశ్వనాధ పిళ్ళై, పి. చంద్రశేఖర్ పాల్గొన్నారు. విద్యార్థులను ప్రోత్సాహించే ఇలాంటి కార్యక్రమములు ఇకమీదట జరుపుతామని కార్యవర్గ సభ్యులైన పి. ఎస్. ప్రకాష్, కె. ఉమా శంకర్, కె. దామోధరం, యు. రజినీకాంత్, కె.శ్యామ్ రాజ, చరణ్, యు. వసంత్ కుమార్, కె. రమేష్ తెలియజేశారు.

## బండారుపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**శ్రీకాళహస్తి/ పెన్ పవర్ /ప్రతినిధి /మే 25 :** శ్రీకాళహస్తి ఎం జీ ఎం హాస్పిటల్స్ మరియు రెడ్ క్రోసెస్ సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి మండలం బండారుపల్లి గ్రామం నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 200 మంది పాల్గొన్నారు. ఎం జీ ఎం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి డాక్టర్లు పరీక్షించి అవసరమగు పరీక్షలు చేసి మందులు ఉచితం గా నే అందజేశారు. బండారుపల్లి గ్రామంలో ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించిన, ఎంజీఎం హాస్పిటల్స్ యాజమాన్యానికి మరియు రెడ్ క్రోస్ సొసైటీ వారికి బండారుపల్లి గ్రామ పెద్దలు ధన్యవాదములు తెలిపారు. రెడ్ క్రోస్ సొసైటీ వారు దగ్గరుండి వైద్య శిబిరంలో అవసరతలను పర్యవేక్షించారు. పై కార్యక్రమంలో ఎంజీఎం హాస్పిటల్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి మరియు చుట్టు పక్క గ్రామాల ఆరోగ్య దృష్ట్యా ఎం జీ ఎం హాస్పిటల్స్ నందు 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటారని అలాగే ఎన్టీఆర్ వైద్య సేవ, ఈ హెచ్ ఎస్ మరియు పలు రకాల ఇన్సూరెన్సు సేవలు పూర్తి ఉచితంగా అందుబాటులో కలవని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఎంజీఎం హాస్పిటల్స్ డాక్టర్‌లు డాక్టర్ వివేక్ చైతన్య (గుండె వైద్య నిపుణులు), డాక్టర్ ఉమామహేశ్వర్ రావు (చిన్న పిల్లల వైద్య నిపుణులు), డాక్టర్ లక్ష్మి ప్రసన్న (స్త్రీ సంబంధిత వైద్య నిపుణులు), డాక్టర్ అర్చన (పంటి సంబంధిత వైద్య నిపుణులు), హాస్పిటల్స్ సిబ్బంది, రెడ్ క్రోస్ సొసైటీ సభ్యులు, బండారుపల్లి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రాయలసీమ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

### కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై మహానాడులో స్పష్టమైన ప్రకటన చేయాలి




**కడప పెన్ పవర్ మే 25 :** రాయలసీమ ప్రాంతం నిత్యం కరువు వలసలు ఆత్మహత్యలతో అల్లాడుతున్న ప్రాంత అభివృద్ధికి లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాలని రాయలసీమ ప్రజా సంఘాల ఐక్యవేదిక నేతలు అవ్వారు మల్లికార్జున, జేవి రమణ, డి.ఎం.ఓబులేసు యాదవ్, వై. ఎం. ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. కడప వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన నేపథ్యంలో దేశంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతాలలో రాయలసీమ ఉందని నాడు పాలకులే చెప్పారని గుర్తు చేశారు ఆ సందర్భంగా కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పార్లమెంటు సాక్షిగా సెయిల్ ఆధ్వర్యంలోనే ఏర్పాటు చేస్తామని చెప్పి గడిచిన 15 సంవత్సరాలలో ఉక్కు ఫ్యాక్టరీ కి ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించకపోవడం దారుణం అన్నారు ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు కారణంగా ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షకుపైగా ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉందన్నారు సీమలో పెండింగ్లో ఉన్న సాగునీటి త్రాగునీటి ప్రాజెక్టుల పూర్తికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు కడప బెంగళూరు రైల్వే లైన్ అమరావతి వరకు కొనసాగించాలన్నారు కడపలో సెంట్రల్ యూనివర్సిటీ ని ఏర్పాటు చేయాలన్నారు కడప రిమ్స్ ను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గా అభివృద్ధి చేయాలన్నారు తిరుపతిలో 16 వేల ఎకరాలకు పైగా ఉన్న ఎర్రచందనానికి ఆధారిత పరిశ్రమ ఏర్పాటు చేయాలన్నారు కొప్పర్తి పారిశ్రామిక వాడ లో స్థానికులకు 70% పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు పులివెందులలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని కోరారు కడపలో జరుగుతున్న మహానాడులో రాయలసీమ డిక్లరేషన్ ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.

## వేసవి నేపథ్యంలో తిరుమలకు పోటెత్తిన భక్తులు





**తిరుమల పెన్ పవర్ మే 25 :** వేసవి సెలవుల కారణంగా గత వారం రోజులుగా తిరుమలలో భక్తుల తాకిడి అనూహ్యంగా పెరిగింది. ఈ క్రమంలో అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా టీటీడీ చర్యలు తీసుకుంటోంది. వైకుంఠం కంపార్టుమెంట్లు, నారాయణగిరి షెడ్లు, బయట క్యూలైన్లలో వేచి ఉన్న భక్తుల కోసం టీటీడీ నిరంతరాయంగా అన్నప్రసాదం, తాగునీటి పంపిణీ ఏర్పాట్లను విస్తృతంగా చేపట్టింది. టీటీడీ యంత్రాంగం కృషితో శనివారం రోజున 90,211 మంది భక్తులకు శ్రీవారి దర్శన భాగ్యం కలిగింది. మే నెలలో 24 రోజుల వ్యవధిలో తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంతో పాటూ ఇతర అన్నప్రసాద కేంద్రాల్లో కలిపి 51 లక్షల మంది భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ జరిగింది. అలాగే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని కంపార్ట్‌మెంట్లు, నారాయణగిరి షెడ్లు, బయట క్యూలైన్లలో మరో 20 లక్షల మందికి పాలు, టీ, కాఫీ, మజ్జిగ, స్నాక్స్ పంపిణీ చేశారు. మే నుంచి ప్రతిరోజూ సగటున 2.5 లక్షల అన్నప్రసాదాలు, 90 వేలకు పైగా అల్పాహారాలు, పానీయాలు అందిస్తున్నారు. మే 24న ఒక్కరోజే మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో 93,950 మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అదే రోజు బయట క్యూలైన్లు, వైకుంఠం ప్రాంతాల్లో 2.72 లక్షల అన్నప్రసాదాలు, 1.17 లక్షల పానీయాలు అందించారు.

**ఆరోగ్యశాఖ విస్తృత సేవలు :**

క్యూలైన్లలో నిరంతరాయంగా తాగునీటి సరఫరా, పరిసరాల పరిశుభ్రతను ఆరోగ్యశాఖ నిర్వహిస్తోంది. మొత్తం 2,150 మంది శానిటరీ కార్మికులు, సూపర్వైజర్లు, మైస్త్రీలు, ఇన్‌స్పెక్టర్లు, యూనిట్ అధికారులు భక్తుల కోసం 24 గంటలు సేవలు అందిస్తున్నారు.

**శ్రీవారి సేవకుల విశేష సేవలు :**

తిరుమలలో ప్రతిరోజూ దాదాపు మూడు వేల మంది శ్రీవారి సేవకులు భక్తులకు విస్తృత సేవలు అందిస్తున్నారు. క్యూలైన్లలోని భక్తులకు నిరంతరాయంగా నాలుగు షిఫ్టులలో అన్నప్రసాదాలు, తాగునీరు పంపిణీ చేస్తున్నారు. వీరి సేవలను శ్రీవారి సేవ గ్రూప్ సూపర్ వైజర్లు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

**క్యూలైన్లు సమర్థవంతంగా నిర్వహణ :** విజిలెన్స్, ఆలయ విభాగాలు దర్శన క్యూలైన్లను సమర్థంగా నిర్వహిస్తున్నాయి. గత మూడు రోజుల్లో దాదాపు 2.4 లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. కల్యాణకట్ట, మెడికల్, రేడియో, రిసెప్షన్ ,బ్రాడ్ కాస్టింగ్ తదితర విభాగాలు కూడా భక్తులకు అవసరమైన సేవలను నిరంతరాయంగా అందిస్తున్నాయి.

## మే 25 నుండి మే 27 వరకు యోగ మాస్టర్ ట్రైనర్లుకు శిక్షణా కార్యక్రమ నిర్వహణ : డిఆర్ఓ

**చిత్తూరు, పెన్ పవర్ మే 25 :** జిల్లాలో మే 25 నుండి మే 27 వరకు యోగ మాస్టర్ ట్రైనర్లు లకు శిక్షణ కార్యక్రమం రెండు రోజులు నిర్వహిస్తున్నామని డిఆర్ఓ కె.మోహన్ కుమార్ తెలిపారు. ఆదివారం చిత్తూరు పట్టణం నందు గల పివికేఎన్ ప్రభుత్వ కళాశాల యోగా హాల్ నందు డిఆర్ఓ డిఎస్ డి ఓ బాలాజీ, ఆయుష్ మెడికల్ ఆఫీసర్, యోగ అసోసియేషన్ సెక్రటరీ శ్రీనివాస నాయుడులతో కలసి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యోగా మాస్టర్ ట్రైనర్లు లకు శిక్షణ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు యోగాంధ్ర కార్యక్రమంను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని, నెల రోజులు పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో యోగ చేయడం వల్ల కలిగే ఆరోగ్య లాభాలపై ప్రజలకు అవగాహన





కల్పించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు గా శిక్షణ పొందిన ఫిజికల్ డైరెక్టర్లు, పిఈటిలు యోగా శిక్షకులు వారి వారి విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారా యోగాంధ్ర కార్యక్రమంను విజయవంతం చేయొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫిజికల్ డైరెక్టర్లు, పీఈటీలు, యోగా శిక్షకులు మాస్టర్ ట్రైనర్లులుగా శిక్షణ పొందిన ప్రతి ఒక్కరూ మండల స్థాయిలో గ్రామాలలోని వారికి శిక్షణ ఇవ్వవలసి ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఈ శిక్షణ కార్యక్రమం లో యోగాను శ్రద్ధగా నేర్చుకోవాలని తెలిపారు. మే 28 నుంచి మే 30 వరకు ఫిజికల్ డైరెక్టర్లు, పీ ఈ టీ లు, యోగా శిక్షకులు మండల స్థాయిలో ప్రతి గ్రామం నుంచి వచ్చిన మాస్టర్ ట్రైనర్ కు లకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఫిజికల్ డైరెక్టర్లు, పిఈటిలు యోగా శిక్షకులు పాల్గొన్నారు.

## ఘనంగా మింజూరు బాల జన్మదిన వేడుకలు..!

**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, మే 25 :** తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నివాసంలో వైసీపీ తిరుపతి జిల్లా విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి మిజూరు బాల(అలియాస్ వంశి)జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఈ వేడుకల్లో సుళ్ళూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యతో పాటు వైసిపి నాయకులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని మీంజూరు బాలకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..అనంతరం కేక్ ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం వైసిపి నాయకులు శాలువలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్,పాదర్తి హరినాద్ రెడ్డి, వైసీపీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కటకం జయరామయ్య,పేర్నాటి



రాహుల్, పేట చంద్రారెడ్డి,మెస్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్లు ధారా రవి,పాలేటి నాగార్జున,షేక్ షబీర్ భాష, కావేరి పాకం అశోక్ కుమార్,ముత్యాల రెడ్డి,భాను, సోషల్ మీడియా నాయకులు సాయి,యువత అధిక సంఖ్యలో పాల్గొని మీన్జూరు బాలకు జన్మదిన వేడుకలను తెలియజేశారు.

## ఎన్‌టిఆర్ ఆశయాలకు దూరమవుతున్న తెలుగు దేశం పార్టీ : డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**కడప పెన్ పవర్ మే 25 :** తెలుగు దేశం పార్టీ రోజు రోజుకూ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అయిన స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి ఆశయాలకు,ఆదర్శాలకు దూరమవుతూ వుందనీ రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలుగు భాష కోసం,తెలుగు జాతికోసం,తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం ఆనాడు స్వర్గీయ ఎన్టీఆర్ రాజకీయ పార్టీని స్థాపించారు అన్నారు. పార్టీ పేరును కూడా తెలుగు దేశం అని పెట్టారు. దురదృష్ట వశాత్తూ చంద్ర బాబు పాలనలో పాఠశాల విద్య లో తెలుగు మాధ్యమం లేదు. తొలి భాషా ప్రయుక్త రాష్ట్రం గా ఏర్పాటైన ఆంధ్ర ప్రదేశ్ లో పాఠశాల విద్య లో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ గత వైకాపా ప్రభుత్వం జీవో 85 జారీ చేసింది.తాము అధికారంలోకి వస్తే జీవో 85 ను రద్దు చేసి పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరిస్తామని చంద్ర బాబు చెప్పారు.అధికారంలోకి వచ్చి 11 నెలలు దాటినా ఆ జీవో 85ను రద్దు చేయ లేదు.మరింత పకడ్బందీగా అమలు చేస్తున్నారు. పొరుగు రాష్ట్రాలైన తమిళ్ నాడు, కర్నాటక, ఒరిస్సాలలో తెలుగు మాధ్యమం పాఠశాలలు వున్నాయి.మన రాష్ట్రం లో లేకపోవడం సిగ్గు చేటు. వైద్య విద్యలో క్యాపిటేషన్ ఫీజ్ వుండ కూడదు. ప్రతిభకు పట్టం కట్టాలి అని ఎన్.టి. ఆర్ చెప్పారు. అందుకు పూర్తి విరుద్ధంగా చంద్ర బాబు పాలన సాగుతోంది. పులివెందుల, పెనుగొండ, మదన పల్లి, ఆదోని, మార్కాపురం పార్వతీపురం, అమలాపురం, బాపట్ల, నర్సీపట్నం తదితర ప్రభుత్వ మెడికల్ కళాశాల ను ప్రైవేట్ పరం చేయాలని చంద్ర బాబు ప్రభుత్వం నిర్ణయించడం గర్హనీయం. దీనివలన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవుతారు.ప్రతిభకు పాడె కట్టడమే అవుతుంది. తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీ నీవా,సాగునీటి ప్రాజెక్టులు యన్టీఆర్ మానస పుత్రికలు.కాంగ్రెస్ ప్రభుత్వాలు సాగునీటి రంగానికి 15 శాతం నిధులు కేటాయించి, ఖర్చు చేసి సింహ బాగం పూర్తి చేశాయి.వైకాపా,టిడిపి ప్రభుత్వాలు సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయి.ఈ ఆర్థిక సంవత్సరం లో కేవలం 3.5 శాతం నిధులు మాత్రమే కేటాయించడం జరిగింది.యన్టీఆర్ పట్ల తెలుగు దేశం పార్టీ నాయకులకు గౌరవం వుంటే ఈ క్రింద పేర్కొన్న అంశాలను అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. 1.జీవో 85 ను రద్దు చేసి పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరించాలి.లేదా పార్టీ పేరును ఇంగ్లీష్ దేశం గా మార్చాలి. 2.వైద్య విద్యను ప్రైవేట్ పరం చేయవద్దు. 3.సాగునీటి రంగానికి బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయించి ఖర్చు చేయాలి. మీడియా సమావేశంలో పులివెందుల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి,వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామ కృష్ణ, వేముల మండల శాఖ అధ్యక్షుడు వెంకటేష్, చక్రాయపేట మండల శాఖ అధ్యక్షుడు రామాంజనేయ రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,నాగ రాజు, రమణ, వినయ్,వేమయ్య,వేమా రాజా, బద్రి, సాయి, రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు



**తిరుమల పెన్ పవర్ మే 25 :** మే 29న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం. తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు జూన్ 02 నుండి జూన్ 10వ తేదీ వరకు వైభవంగా జరుగనున్న నేపథ్యంలో టిటిడి విస్తృత ఏర్పాట్లు చేప్టటింది. జూన్ 01వ తేదీ సాయంత్రం అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజూ ఉదయం 7 నుండి 9 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి.

బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :

తేదీ : 02.06. 2025
ఉదయం-ధ్వజారోహణం
రాత్రి-పెద్దశేష వాహనం
03.06. 2025.
ఉదయం-చిన్నశేష వాహనం
రాత్రి-హంస వాహనం
04.06. 2025.
ఉదయం-సింహ వాహనం
రాత్రి-ముత్యపుపందిరి వాహనం
05.06. 2025.
ఉదయం-కల్పవృక్ష వాహనం
రాత్రి -సర్వభూపాల వాహనం
06.06. 2025.
ఉదయం-మోహినీ అవతారం
రాత్రి-గరుడ వాహనం
07.06. 2025.
ఉదయం-హనుమంత వాహనం
రాత్రి-గజ వాహనం
08.06. 2025.
ఉదయం-సూర్యప్రభ వాహనం
రాత్రి-చంద్రప్రభ వాహనం
09.06. 2025.
ఉదయం-రథోత్సవం
రాత్రి %-% అశ్వవాహనం
10.06. 2025.
ఉదయం-చక్రస్నానం

రాత్రి-ధ్వజావరోహణం ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మే 29న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో మే 29వ తేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. జూన్ 02 నుండి 10వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.

ఈ సందర్భంగా తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 6.30 నుండి 9.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను ఉదయం 10 గంటల నుండి సర్వదర్శనానికి అనుమతిస్తారు.

బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు : శ్రీ గోవిందరాజస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో టిటిడి అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. వేసవి నేపథ్యంలో చలువ పందిళ్లు, వైట్ పెయింట్, ఆలయం పరిసరాలలో ఆకట్టుకునేలా రంగోలీలు, విద్యుత్ అలంకరణలు, పెయింటింగ్స్, పుష్పలంకరణలు తదితర ఏర్పాట్లు చేపట్టారు.

## విశ్వామిత్ర లైట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ర్యాలీ



**శ్రీకాళహస్తి/ పెన్ పవర్/ ప్రతినిధి/ మే 25 :** విశ్వామిత్ర లైట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శ్రీ జ్ఞాన ప్రసూనాంబ పిరమిడ్ ధ్యానసేవ ట్రస్ట్ సహకారంతో శ్రీకాళహస్తి పట్టణంలోని బహుదూర్ పేటలో సోమవారం శాకాహర ర్యాలీ ఘనంగా నిర్వహించారు. విశ్వామిత్ర లైట్ ఫౌండేషన్ నాలుగు రాష్ట్రాలలో 108 శాకాహర ర్యాలీలు నిర్వహిస్తోంది.. ఇందులో భాగంగా సోమవారం బహుదూర్ పేటలో ర్యాలీ జరిగింది. బహుదూరు పేట, తెట్టు పరిసర ప్రాంతాల్లో ర్యాలీ చేశారు. శాకాహారంతోనే ఆరోగ్యంగా ఉండవచ్చు అంటూ కరపత్రాలు పంపిణి చేసి ప్రజలకి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ ధ్యానులు పాల్గొన్నారు. తిరుపతి జిల్లాతోపాటు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ధ్యానులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ జాతరలో పుష్పగిరి గిరి ప్రదక్షిణ ప్రచారం చేస్తున్న సమితి అధ్యక్షులు శ్రీ సట్టి భారవి



**కడప పెన్ పవర్ మే 25 :** కడప నగరం,విశ్వనాధపురం లో వెలసి ఉన్న శ్రీ పోలేరమ్మ దేవత సన్నిధిలో 25/05/25 తేదీ ఆదివారం జరిగిన జాతరలో న్యాయవాది శ్రీ సట్టి భారవి,శ్రీ పుష్పగిరి తీర్థ క్షేత్ర ధర్మ పరిరక్షణ సమితి ఉపాధ్యక్షులు మోడపోతుల సత్యనారాయణ గాంధీ, సభ్యులు గంగయ్య, శ్రీనివాసులు,శ్రీ జగన్మాత మారెమ్మ దేవాలయం నిర్వాహకులు భాస్కర,రమేష్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు భారవి అక్కడున్న భక్తులకు ప్రతి పౌర్ణమి నాడు పుష్పగిరి మహా క్షేత్రంలో జరిగే గిరి ప్రదర్శన కార్యక్రమం గురించి చెప్పడం జరిగింది. జూన్ 11 పౌర్ణమి సందర్భంగా గిరిప్రదక్షిణలో పాల్గొనాలని భక్తులకు తెలియజేశారు. దాతల సహకారంతో అల్పాహారం, మజ్జిగ, మంచినీరు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

